# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 24 | 28.09.2025 | ఆదివారం | పేజీలు : 03



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




## బతుకమ్మ.. బతుకమ్మ..

# ఉయ్యాలో..

- పెద్దమడూరు ఘనంగా బతుకమ్మ వేడుకలు
- సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, దేవరుప్పల :**

దేవరుప్పుల మండలంలోని పెద్దమడూరులో ఏడవ రోజు బతుకమ్మ సంబరాలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పాటలు పాడి సంబరాలను చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది మహిళలకు ప్రత్యేకమైన పండుగ. ఈ పండుగలో మన తెలంగాణ సాంప్రదాయం, ఆచారాలు, ఆత్మీయత ప్రతిబింబిస్తాయని అన్నారు. పూలతో అలంకరించే బతుకమ్మ మన ప్రకృతిపట్ల గల ప్రేమను, గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు. మహిళలు ఒక చోట చేరి పాటలు పాడుతూ, ఆడుతూ తెలిపారు.ఈ పండుగను జరుపుకోవడం సామాజిక ఐక్యతకు ప్రతీక అని అన్నారు.



## లాటరీ ద్వారా జడ్పీటీసీ

# రిజర్వేషన్లు ఖరారు

- అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్న కలెక్టర్ పింకేష్ కుమార్



**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లాలోని 12 మండలాలకు జడ్పీటీసీ రిజర్వేషన్లకు లాటరీ ప్రక్రియను ఆదనపు కలక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్ తో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. మండలాలు వారీగా ముందుగా తెలియజేస్తూ ఆయా మండలాల మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టి ప్రదర్శంపజేస్తూ ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలన్నారు.కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత కలెక్టరేట్, ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారి చౌడేశ్వరి, ఈడీఎం గౌతమ్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్డీవో ఆఫీస్‌లో సర్పంచులు, ఎంపీటీసీలకు..

జనగామ ఆర్డీఓ కార్యాలయంలో శనివారం సర్పంచ్ లు, ఎంపీటీసీ రిజర్వేషన్లను ఆర్డీఓ గోపిరామ్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో లాటరీ ప్రక్రియ ద్వారా ప్రకటించారు. గ్రామాలు, మండలాల వారీగా తెలియజేస్తూ మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏఓ శ్రీనివాస రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సౌత్ జోన్ అథ్లెటిక్స్‌లో కేసిరెడ్డిపల్లి గ్రామస్తుడికి రజత పథకం కైవసం

2 లో

## కొండా బాపూజీని తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి

- బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్

2 లో



# తెలంగాణ తొలి పోరాట యోధుడు లక్ష్మణ్ బాపూజీ

■ **ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**



**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవిని సైతం వదిలేసి తొలి పోరాటయోధుడిగా గుర్తింపు పొందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలోమ్ తో కలిసి ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవం పురస్కరించుకొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహనీయులని కీర్తించారు. కులవృత్తులను ప్రోత్సహించారని వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ గ్రాండ్ ఫాదర్ గా పిలవబడే కొండా లక్ష్మణ్ లక్షణాలను నేటి యువతరం పుణికి పుచ్చుకోవాలని, వారి ఆశయ సాధనలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, పో.ప. జిల్లా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఏలే జనార్ధన్, కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, ఇతర కుల సంఘం నాయకులు జిల్లా అధికారులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి

■ **బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్న మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్,జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,తో కలిసి సుధాకర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి వరప్రసాద్, చిలుకమారి శ్రీధర్,కామారపు సునిల్, చిదురాల దేవేందర్,ఈగ శ్రీను, ఎనగందుల శ్రీనివాస్, రాపోలు రాంబాబు, వైట్ల పుండరీకుడు మార్గం సారంగపాణి, మార్గం సతీష్, పొన్నాల వీరయ్య, పాల్గొన్నారు.





## కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు

**అధికారులతో కలిసి బతుకమ్మ ఆడిన ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్**

**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలో వివిధ శాఖల మహిళా అధికారులు సిబ్బంది తో కలిసి కలెక్టర్ పింకేష్ కుమార్ బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, కూర్చి గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. అదనపు పీడీ లు చంద్రశేఖర్, నూరుద్దీన్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి,మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.





## కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, స్వరాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన తెలంగాణ బాపూజీ స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి,మంత్రి పదవిని కూడా త్యజించినత్యాగశీలని,మూడు దశల ఉద్యమాలకు ఊపిరిలూదినమహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని తెలిపారు.




## సౌత్ జోన్ అథ్లెటిక్స్‌లో కేసిరెడ్డిపల్లి గ్రామస్తుడికి రజతం

**పాలకుర్తి వాణి, బచ్చన్నపేట :** గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించిన 36వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ లో బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామస్తుడు, ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీఏ ప్రథమ సంవత్సరం చదువు తున్న జి.సునీల్ కుమార్ 18 ఏళ్ల షాట్పుట్ వి భాగంలో రజత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ సం దర్భంగా కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జితేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ టి.కళ్యాణి, అధ్యాపక బృందం, బోధనేతర అభినందనలు తెలిపారు.

## గంజాయి కేసు నిందితుడు అరెస్ట్

**పాలకుర్తి వాణి, భీమదేవరపల్లి :** హుజురాబాద్ పరిధిలో గంజాయి కేసులో కొంతకాలంగా పోలీసులను తప్పించుకుంటూ వస్తున్న నిందితుడు తరుణ్ కిట్టును ముల్కనూర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఎల్కతుర్తి సీఐ ఆదేశాల మేరకు శనివారం ముల్కనూర్ పోలీసుల బృందం పూర్తి నిఘా పెట్టి నిందితుడి అదుపులోకి తీసుకుంది. అనంతరం తరుణ్ కిట్టును రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో తన ప్రతిభ, కృషి కనబరిచిన కానిస్టేబుల్ నీరజ్‌ను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# పాలకుర్తిలో ప్రతి ఇంటా ఎన్నికల సంబురాలు

- బీసీ రిజర్వేషన్‌తో బీసీలు, మహిళలకు రాజ్యాధికారం
- ఝాన్సీరెడ్డి, యశస్విని రెడ్డిలకు బీసీ మహిళల కృతజ్ఞతలు



**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి :** స్థానిక ఎన్నికల బీసీ, మహిళా రిజర్వేషన్ ప్రకటనతో పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఇంటా సంబరాలు మరో బతుకమ్మ పండుగను గుర్తుకు తెస్తున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా బిసిల జనాభా దామాషా ప్రకారం అలాగే మహిళల రాజ్యాధికారం అందని ద్రాక్షలాగా ఉండిపోయింది. ఎట్టకేలకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకుర్తిలోని టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిల నాయకత్వం ఒక్కసారిగా పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి ఇంటా రెండు పండుగల్ని మోసుకొచ్చింది. ఒకటి బిసి రిజర్వేషన్ మరొకటి నియోజకవర్గంలోని అత్యధిక మండలాల్లో జడ్పీటిసి, ఎంపిపిల స్థానాలను మహిళలకు దక్కడం. శనివారం నియోజకవర్గంలోని అన్నీ మండలాల్లో జడ్పీటిసి, ఎంపిపి రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. వీటిల్లో దేవరుప్పుల మండలంలో జడ్పీటిసి ఎస్టీ (జనరల్)కు కేటాయించగా, ఎంపిపి స్థానాన్ని కూడా ఎస్టీ (మహిళ)కు కేటాయించారు. అలాగే కొడకండ్ల మండలం జడ్పీటిసిని జనరల్ (మహిళ)కు కేటాయించగా, ఎంపిపిని జనరల్‌కు కేటాయించారు.

అలాగే పాలకుర్తి మండలం జడ్పీటిసిని బీసీ (మహిళ)కు కేటాయించగా, ఎంపిపి స్థానాన్ని కూడా బీసీ(మహిళ)కు కేటాయించారు. అదేవిధంగా రాయపర్తి మండలం జడ్పీటిసిని బిసి మహిళకు, ఎంపిపిని కూడా బిసి మహిళకు కేటాయించారు. పెద్దవంగర మండలంలో జడ్పీటిసిని పస్సీ ( జనరల్) ఎంపిపిని బిసి ( జనరల్)కు కేటాయించారు. అదేవిధంగా తొర్రూరు మండలంలో జడ్పీటిసిని బిసి మహిళకు కేటాయించగా, ఎంపిపిని బిసి(జనరల్) కు కేటాయించారు.

ఇలా ఒకవైపు బిసిలతోపాటు మహిళలకు అత్యధిక ప్రాధాన్యత దక్కడంతో పాలకుర్తి నియోజకవర్గంలో బతుకమ్మ తరువాత ఎన్నికల రూపంలో మరో పండుగ వచ్చినట్లయింది. నియోజకవర్గాలన్నీ కూడా మహిళలు, బిసిల నాయకత్వంతో గ్రామాల అభివృద్ధి తలరాతల్ని మార్చనున్నాయన్నది ప్రతిఒక్కరిని ఆనందంతో ముంచెత్తుతోంది.

## బీసీల్లో ఆనందోత్సాహాలు

ఎన్నో దశాబ్దాలుగా జనాభా దామాషా ప్రకారం బిసిలకు రిజర్వేషన్లను అమలు చెయ్యాలని రాజ్యాంగంలో ఉన్నప్పటికీ అమలు కాకుండానే అనేక ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ వచ్చాయి. ఇన్ని సంవత్సరాలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో అత్యధిక జనాభా కలిగి, సమాజంలో వెనుకబడిన బిసిలకు రాజ్యాధికారంలో సముచిత స్థానాన్ని కల్పించాలని రిజర్వేషన్లు అమలుకు పూనుకోవడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. బిసిల జీవితాల్లోనే సరికొత్త అధ్యాయానికి అంకురార్పణ ఏర్పడిరదని ప్రతి బిసి కుటుంబం భావిస్తోంది.





## పాలకుర్తిలో మహిళల రాజ్యాధికార కల సాకారమవుతోంది..

మహిళలు రాజ్యాధికారంలోకి రావడం అనేది ఒకప్పుడు అల్లంత దూరాన ఉన్న కలగా వుండేది. కానీ ఇప్పుడు అది దగ్గరై కళ్ళ ముందు సాక్ష్యాత్కారమవుతోంది. ఎప్పుడూ ప్రజా పదవుల్లో ఇంత పెద్ద ఎత్తున నిలబడతామని ఊహించని మహిళలు, ఇప్పుడు ముందుకు వచ్చి బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ ఆనందం వ్యక్తిగతం మాత్రమే కాదు, సామూహికం. ప్రతి కూతురు, తల్లి, అక్కకూ ఇది ఒక ఉత్సవం లా అనిపిస్తోంది. బతుకమ్మ, బోనాల పండుగల రంగులు ఇప్పుడు ఆడవాళ్ళ రాజ్యాధికార పండుగల ఆత్మతో కలిసిపోయాయి. కాంగ్రెస్ నాయకత్వం, ముఖ్యంగా టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశశ్విని రెడ్డిలు ఈ సంబరానికి మూలంగా నిలిచారు. ప్రతి మండలంలో మహిళల స్వరం బలంగా వినిపించేలా చేశారు. ప్రతి ఇంటికి మహిళలతో వెలుగు దీపాలను నింపడానికి ఈ రిజర్వేషన్లతో అంకురార్పణ చేశారు. మహిళల గొంతుకలకు బలమైన చట్టాన్ని ఒక హక్కుగా తీసుకువచ్చారు. ఇది పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి జరుపుకునే సరికొత్త పండుగకు ఆరంభంగా నిలిచింది. ఈ సంబరం ఇప్పుడు కేవలం సాంస్కృతిక అంశం మాత్రమే కాదు. ఇది స్త్రీ పురుష సమానత్వం, స్వాభిమానానికి సంకేతం. నియోజకవర్గంలోని బిసిలు, మహిళలంతా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్స్న రెడ్డికి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341